

# మక్తల్ నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

10

నమస్తే తెలంగాణ

మంగళవారం 14 నవంబర్ 2023

## భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి



పార్టీలో చేరినవారితో చిట్టె సుచరితారెడ్డి

మక్తల్ టౌన్ నవంబర్ 13: నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి, రైతుబంధు సమితి సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలోని 2,4,14 వార్డులకు చెందిన 50మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గాన్ని కుటుంబంలా భావించి నిరంతరం నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలను చూస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని సీఎం కేసీఆర్‌కు మక్తల్ నియోజక వర్గాన్ని కానుకగా ఇద్దామన్నారు.

### కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే మోసపోతారు

మక్తల్ అర్బన్,నవంబర్13: కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే మోసపోతారని జిల్లా రైతుబంధు సమితి సభ్యురాలు చిట్టెం సుచరితా రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్‌లో ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో 5వవార్డు కౌన్సిలర్ మొగిలప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ కి చెందిన 50 మంది కార్యకర్తలు చిట్టెం సుచరితా రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

- చిట్టెం చాణక్యరెడ్డి

అమరచింత, నవంబర్ 13: నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువనాయకుడు చిట్టెం చాణక్యరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం అమరచింత పట్టణంలోని రాజావాలి దర్గాలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ తదితరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకటో వార్డులో ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన యువకులు చిట్టెం చాణక్యరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మి, లెనిన్, సింధు, రాజశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఏపీ.రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు చిన్నబాలరాజ్, జింక రవి, రాజేశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం అందించాలనే..

- బీఆర్ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్న వివిధ పార్టీల నాయకులు
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



గుడెబల్లూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్ నవంబర్ 13: సీఎం కేసీఆర్ సారథ్యంలోని సంక్షేమ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయం అందిచాలనే లక్ష్యంతో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రాపాలకుల చెర నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే ఆదర్శంగా నిలిపారన్నారు. అభివృద్ధిని చూసి తాము కూడా సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలవాలని సంకల్పంతో మక్తల్ నియోజకవర్గంలోని పలు మండలాల కాంగ్రెస్ టీడీపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా భారత రాష్ట్ర సమితిలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం సూచించారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పాత కొత్త అనే తేడా లేకుండా సముచిత స్థానం కల్పించడంతోపాటు వారికి వెన్నంటే ఉంటానన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి మరోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించి మక్తల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేసి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మక్తల్, మాగనూర్, నర్వ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాయకులు రాజుల ఆశిరెడి, చిన్న హనుమంతు, జయానంద్, గాల్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పసల రంజిత్ రెడ్డి, జుట్ల సాగర్, నేతాజీ, ఈశ్వర్ యాదవ్, ఎల్లలింగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గడప గడపకూ వివరించాలి

కృష్ణ, నవంబర్13 : బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకూ వివరించి పార్టీ హ్యాట్రిక్ విజయం కోసం కృషిచేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం ఆయన మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్ చార్జి ఆంజనేయగౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, మళ్లీ గెలిస్తే అమలు చేయనున్న మ్యానిఫెస్టోను గడప గడపకు వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజల ను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయ నను మూడో సారి భారీ మెజార్టీతో గెలింపించాలని కోరారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వారు ఎమెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌పాటిల్, నాయకులు రాజుల ఆశిరెడ్డి, సర్పంచ్ మహదేవమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మోనేశ్, మండల యువ నాయకుడు శివరాజ్‌పాటిల్, సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సింగల్ విండో డైరెక్టర్ విజయ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖదీర్, నా యకులు, సంతోశ్, అమరేశ్, ఆంజనేయులు, వెంకటేశ్, సునీల్‌గౌడ్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు

## బీఆర్ఎస్‌నాయకుల ముమ్మర ప్రచారం

ఆత్మకూరు, నవంబర్ 13: పట్టణంలోని 6వ వార్డులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ , కౌన్సిలర్ యాదమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఈటె కిషన్‌చంద్ తదితరులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, దయానంద్‌చారి, మన్యం, గోపాల్‌యాదవ్, విష్ణు, రాజు, రాము, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఊట్కూర్‌లో..

ఊట్కూర్, నవంబర్ 13: మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సోమవారం బిజ్వారం, కొల్లూరు, సంస్థాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను,ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామలింగంగౌడ్, రమేశ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నర్వలో..

నర్వ నవంబర్13: మండలంలోని నర్వ, కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి, కల్వాల, పెద్దకడ్మూర్, ఎల్లంపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతి గడపలకు అందుతున్నాయని మరో సారి కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకలు అయ్యన్న, శంకర్,వెంకటేశ్వర్‌రావు, శివ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్



నర్వమండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఊట్కూర్ లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### బీఆర్ఎస్‌లో చేరికలు..

నర్వ మండలం పాతర్చేడ్ గ్రామానికి చెందిన ఏబీవీపీ,ఇతర పార్టీలకు చెందిన దాదాపు 20 మంది యువకులు సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి సతీమణి చిట్టెం సుచరిత సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఏబీవీపీ నాయకులు నరేందర్ గౌడ్, రాజేందర్‌రెడ్డితో పాటు గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్, శివ, కురుమూర్తితో పాటు మరో 15 మంది యువకులు ఉన్నారు. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణకర్‌రెడ్డి,నాయకులు బీ.కే నర్సింహ,శేఖర్ తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

అమరచింత, నవంబర్ 83: మండలంలోని వివిధ గ్రామాల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద అధికారులు వాహనాల తనిఖీని మమ్మురం చేశారు. ఆది సోమవారాల్లో నాగల్ కడ్మూర్ చెక్‌పోస్టు వద్ద, మాస్తీపూర్ క్రాస్‌రోడ్డు వద్ద అధికారులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ వాహనంలో తరలిస్తున్న రూ.3.80 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసి నారాయణపేట గ్రీవెన్స్ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఎస్‌టీ అధికారులు తెలిపారు.

### బార్డర్ చెక్‌పోస్టువద్ద..

కృష్ణ, నవంబర్ 13 : మండలంలోని చేగుంట బార్డర్ చెక్ పోస్ట్ వద్ద అధికారులు నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ.1.90లక్షలు పట్టుకున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లాకు చెందిన కిరణ్ కారులో నగదును తరలిస్తునట్లు గుర్తించారు. నగదుకు సంబంధించిన ఎలాంటి రసీదు, పత్రాలు లేక పోవడంతో స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు.

## చెక్ పోస్ట్‌ల తనిఖీ

కృష్ణ, నవంబర్ 13:మండలంలోని తెలంగాణ– కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టులను నారాయణపేట జిల్లా ఎన్నికల అబ్జర్వర్లు బీపీ చౌహన్, డీఐజీ ధ్రువ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, ఎక్సైజ్ , కేంద్ర సాయుధ బలగాలు వాహనాల తనిఖీల్లో తీసుకుంటున్న జగ్రత్తలు అడిగి తెలుసుకొని, వాహనాల తనిఖీ రిజిస్టర్ పరిశీలించారు. రిజిస్టర్‌లో ప్రతి వాహనం తనిఖీ పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంలాల్, ఎస్సై విజయ్ భాస్కర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.